సాక్షి
వికారాబాద్

సోమవారం । 15 । సెప్టెంబర్ । 2025



స్థాయి పెంచి.. సేవలు పంచి

కొడంగల్ ప్రభుత్వాస్పత్రిలో రోగులకు 134 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయి.

8లో ▸



రైతన్న కలత!

వానాకాలం పూర్తి కావస్తోంది. పంటల సాగు చేసిన రైతులకు యూరియా కొరతతో కలత చెందుతున్నారు.

9లో ▸



మహిళల అభివృద్ధికి కృషి

మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు నర్సింహారెడ్డి అన్నారు.

9లో ▸

న్యూస్‌రీల్

నేడు ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ధర్నా

పూడూరు: ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చి రైతులను ఇబ్బందులపాలు చేయడం సరి కాదని పీఏసీఎస్ చైర్మన్ పట్లోళ్ల నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కొంతమంది ప్రయోజనం కోసం పాత అలైన్ మెంట్‌ను మార్చారని ఆరోపించారు. ఇందుకు నిరసనగా సోమవారం భూ నిర్వాసితులతో కలిసి మండలంలోని మన్నెగుడలో చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. భూములు కోల్పోతున్న రాకంచర్ల, పూడూరు, మంచన్‌పల్లి, తుర్క ఎన్కేపల్లి, గొంగుపల్లి, ఎన్కేపల్లి తదతర గ్రామాల రైతులు ధర్నాలో పాల్గొనాలని ఆయన కోరారు.

రేపటి నుంచి ఎంబీబీఎస్ కౌన్సెలింగ్



తాండూరులో ఏర్పాటు చేసిన కొడంగల్ వైద్య కళాశాల

కొడంగల్: కొడంగల్ ప్రభుత్వ మెడికల్ కళాశా లలో రేపటి నుంచి ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం తాండూ రులోని వైద్య కళాశాల భవనంలో కొడంగల్ మెడికల్ కళాశాలను తాత్కాలికంగా నిర్వహిం చనున్నారు. అక్కడ అన్ని వసతులతో భవ నాన్ని సిద్ధం చేశారు. 2025 – 26 విద్యా సం వత్సరానికి గాను ఎంబీబీఎస్ కోర్సుల్లో కన్వీ నర్ కోటా ప్రవేశాల కోసం ఈ నెల 16నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభిస్తారు. ర్యాం కర్ల ప్రొవిజనల్ మెరిట్ లిస్టును కాళోజీ నారా యణరావ్ ఆరోగ్య విశ్వవిద్యాలయం సిద్ధం చేస్తోంది.

ఘనంగా హిందీ దివస్



ధారూరు: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఆదివారం హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు. కవయిత్రి మొల్ల తాం డూరు కళావేదిక ఫౌండర్, అధ్యక్షుడు కేవీఎం వెంకట్, హరివిల్లు ఫౌండేషన్ అధ్యక్షుడు మురారినాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం సాగిం ది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందీ భాషను బాల్యం నుంచే నేర్చుకోవాలని సూచించారు. హిందీ దేశ ఐక్యతకు ప్రతీక అన్నారు. మన సంస్కృతి, సాహిత్య సంపదకు అద్దం పటే సాధనం హిందీ అని వారు పేర్కొ న్నారు. హిందీ కవితా పఠనంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కేజీ బీవీ ఎస్వో ప్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు



మాట్లాడుతున్న సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్పతినాయక్

కద్లాల్: గిరిజన లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం ఎవరు చేసినా సహించేది లేదని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్పతినాయక్ హెచ్చరించారు. మం డల కేంద్రంలో ఆదివారం సేవాలాల్ సేన నాయకులతో కలిసి మాట్లాడారు. గిరిజన లం బాడీలను కించపరుస్తూ మాట్లాడే వారిని ఆయా పార్టీల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఎస్టీ పంచాయ తీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తిం చాలని కోరారు. కార్యక్రమంలో సేన జిల్లా అధ్యక్షుడు నరేశ్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జైపాల్‌నా యక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానా యక్, సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్ పత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మైసిగండి మైసమ్మ సన్నిధిలో సినీ నటుడు శ్రవణ్

కద్లాల్: మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ ఆలయాన్ని ఆదివారం సినీనటుడు శ్రవణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అం దజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ స్నేహలత, నిర్వాహకులు పాల్గొన్నారు.



పరిగి: ర్యాలీలో ముస్లిం మత పెద్దలు, ఆయా పార్టీల నాయకులు

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

పరిగి పట్టణం, దోమ మండలం బొంపల్లి గ్రామంలో ఆదివారం మిలాద్ ఉన్ నబీ వేడు కలను మైనార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం చేపట్టారు. శాంతి ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మహ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడవాలని సూచించారు. పరిగి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

– పరిగి/దోమ



దోమ: బొంపల్లి గ్రామంలో అన్నదాన కార్యక్రమం

నిర్వహణ భారంగా..!

రైతు వేదికలకు నిధులు విడుదల చేయని ప్రభుత్వాలు

- నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి
- కనీస సౌకర్యాలు లేక అన్నదాతల ఇబ్బందులు
- సొంత డబ్బు వెచ్చిస్తున్న అధికారులు
- జిల్లా వ్యాప్తంగా 99 వేదికలు



దాదాపూర్‌లోని రైతు వేదిక భవనం

దోమ: రైతు వేదికల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వాటి నిర్వహణకు నాలుగేళ్లుగా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. దీంతో వ్యవ సాయ విస్తరణ అధికారులు ఇబ్బందులు పడుతు న్నారు. కొంతమంది సొంత డబ్బులతో నెట్టుకొస్తు న్నారు. విద్యుత్ బిల్లులు పెరుకుపోవడంతో కనెక్షన్ కట్ చేస్తారేమో అన్న ఆందోళన ఏఈఓల్లో నెలకొం ది. నాలుగేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఉన్నత లక్ష్యా లతో రైతు వేదికలను నిర్మించింది. పంటల సాగుపై అన్నదాతలకు సూచనలు, సలహాలు, శిక్షణ తరగ తుల నిర్వహణ, నూతన వంగడాలు, రైతుల సం క్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలను ఇక్కడ వివరించే వారు. ప్రతి 5వేల మంది రైతులకు నాలుగు నుంచి ఐదు గ్రామాలను కలిపి ఓ క్లస్టర్‌గా ఏర్పాటు చేసి.. ఓ రైతు వేదికను నిర్మిం చారు. జిల్లా వ్యాప్తంగా 99 రైతు వేదికలు అం దుబాటులోకి వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో వీటి నిర్వహణకు నిధులు కేటాయించక పోవడంతో ఆ భారం ఏఈఓలపై పడింది.

కనీస సదుపాయాలు కరువు

రైతు వేదికల్లో చాలా చోట్ల మంచినీటి సదుపాయం కూడా లేదు. వాటిని శుభ్రంగా ఉంచడానికి స్వీప ర్లను నియమించలేదు. విద్యుత్ చార్జీలు, మరు గుదొడ్ల నిర్వహణకు నిధులు అవసరమవుతాయి. ఆరంభంలో ప్రభుత్వం నెలకు రూ.3 వేలు కేటాయించింది. అవి సరిపోవక పోవడంతో అధి కారులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ప్రతి నెలా రూ.7 వేలు ఇస్తామని, ఆ మొత్తాన్ని రూ. తొమ్మిది వేలకు పెంచింది. 2022 డిసెంబర్ నుంచి ఏప్రిల్ 2023 వరకు నిధులు వచ్చాయి. ఆ తర్వాత నుంచి నిలిచిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నిధులు కేటాయించలేదు. దీంతో ఏఈఓలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. నిత్యం ఆన్‌లైన్ ద్వారా పం టలు, రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు పంపాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో విద్యుత్ సదుపాయం లేకపోతే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉంటాయని ఏఈఓలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు తీసుకోవాలి



రైతు వేదికల నిర్వహణకు నిధులు విడుదల చేయాలి. నాలుగేళ్ల కాలంలో ఐదు నెలలు మాత్రమే డబ్బులు ఇచ్చారు. వాటి నిర్వహణ భారంగా మారింది. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

– ఎం వంశీకృష్ణ, ఏఈఓ, కన్మన్‌కల్వా క్లస్టర్, చౌడాపూర్

నిధులు ఇవ్వాలి



రైతు వేదిక నిర్వహణ భారంగా మారింది. పరి శుభ్రత, స్టేషనరీ, కరెంటు బిల్లు వంటివి తామే భరిం చాల్సి వస్తోంది. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది.

– చెన్నయ్య, ఏఈఓ, దాదాపూర్ క్లస్టర్, దోమ

స్వీపర్లను నియమించాలి



స్వీపర్లు లేక రైతు వేదికలు అపరిశుభ్రంగా మారాయి. తామే వాటిని శుభ్రం చేయాల్సి వస్తోంది. వాష్ రూమ్ లేక నానా అవస్థలు పడుతున్నాం. మహిళా ఏఈఓల పరిస్థితి దయనీయంగా మారింది.

– హారిక జయని, ఏఈఓ, మోత్కూర్ క్లస్టర్, దోమ

నివేదికలు పంపాం



రైతు వేదికల నిర్వహణకు అవసరమయ్యే నిధుల కోసం ప్రభుత్వానికి నివేది కలు పంపాం. నిధులు లేక ఏఈఓలు ఇబ్బంది పడు తున్న విషయం మా దృ ష్టికి వచ్చింది. నిధులు రాగానే ఏఈఓల ఖాతాల్లో జమ చేస్తాం.

– రాజరత్నం, డీఏఓ

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

కద్లాల్: హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించాలని ఆల్ హమాలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం హమాలీ యూని యన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెపాక వీరయ్య అధ్యక్ష తన జిల్లా హమాలీ కార్మిక యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లా డుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో కార్మిక వ్యతిరేక విధానాలు అవ లంబిస్తోందని విమర్శించారు. పోరాడి సాధిం చుకున్న 29 చట్టాలు యథావిధిగా కొనసాగించాల ని, పనిభారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడు తూ.. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లను మార్చుకోకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. అనంతరం జిల్లా హమాలీ యూని యన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పగడాల యాదయ్య, అధ్యక్షుడిగా శేఖర్, ప్రధాన కార్యదర్శిగా చంద్రమోహన్, కోశాధికారిగా పెంటయ్య, ఉపాధ్యక్షులుగా వీరయ్య, గోపాల్, రమేశ్, దుర్గయ్య, సహాయ కార్యదర్శులుగా మొగులయ్య, కృష్ణయ్య, సత్యనా రాయణ, నర్సింహ, దయానంద్, వెంకటయ్య ఎన్నికయ్యారు.

అధికారికంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా

హుడాకాంప్లెక్స్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవం పేరుతో సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలను నిర్వహిం చాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ అజీ జ్‌పాషా డిమాండ్ చేశారు. పార్టీ సరూర్‌నగర్ మం డల సమితి ఆధ్వర్యంలో ఆదివారం భగత్‌సింగ్‌నగ ర్‌లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. ప్రభుత్వాలు సమైక్య దినోత్సవమంటూ, ప్రజాపాలన దినోత్సవమంటూ రకరకాల పేర్లతో వేడుకలు జరపడమేమిటని ప్రశ్నించారు. నాటి సాయుధ పోరాటమే లేకపోతే నేడు తెలంగాణ రాష్ట్రమే ఉండేది కాదన్నారు. సాయుధ పోరాటం అనే పేరు పలికేందుకు భయముంటే తెలంగాణ రైతాంగ పోరాటం పేరుతోనైనా ఉత్సవాలు నిర్వ హించాలని డిమాండ్ చేశారు. నాటి సమరయో ధుల త్యాగాలు, చరిత్ర భావితరాలకు అందించేం దుకు హైదరాబాద్‌లో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయాలని, పోరాటానికి నాయకత్వం వహించిన బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, చాకలి ఐలమ్మ, కమలాదే వి, ధర్మభిక్షం వంటి మహానేతల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఐతరాజు భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపాల్, ఎస్టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు జిల్లాల కృష్ణ, మహ బూబ్, కమలమ్మ, రమావత్ సక్రునాయక్, వర్రె ఇస్తారు, నూర్జహాన్, నర్సమ్మ పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న తండా వాసులు, బీఆర్ఎస్ నాయకులు

బస్ షెల్టర్ కూల్చివేతపై ధర్నా



కూల్చివేసిన బస్ షెల్టర్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ శైలజ తదితరులు

బంట్వారం: కోట్‌పల్లి మండలం బార్వాద్ తండా గేటు వద్ద బస్ షెల్టర్‌ను శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో కూల్చివేశారు. ఆది వారం ఉదయం విషయం తెలుసుకున్న తండా వాసులు పోలీసులకు సమాచారం అందించారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడంపై రోడ్డుపై బైఠా యించి నిరసన తెలిపారు. వీరికి బీఆర్ఎస్ మం డల అధ్యక్షులు సుందరి అనిల్, మాజీ సర్పంచులు వెంకటేష్ యాదవ్, రాంప్రసాద్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రజ లకు ఉపయోగపడే బస్ షెల్టర్‌ను కూల్చి వేయడం దారుణమన్నారు. నిందితులను పట్టుకుని చట్టపర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనా స్థలాన్ని కోట్‌పల్లి ఎస్ఐ శైలజ పరిశీలించి వివరాలు సేకరించారు. రోడ్డుపై బైఠాయించిన తం డా వాసులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజే శారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

❖ కుంట.. వెంచరేనంట!



రియల్ వ్యాపారుల అక్రమాలకు అడ్డూ అదుపులేకుండా పోతోం ది. ఏకంగా ఓ కుంటనే వెంచర్ వేసి ప్లాట్లు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. రూపాయిరూ పాయి కూడబెట్టుకొని కొను గోలు చేసిన వారికి తర్వాత పాట్లు తప్పడం లేదు. నందిగామ మండలం చేగూరు శివారులోని కుంటలో వేసిన వెంచర్ ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా మునిగిపోయింది. దీంతో తమ ప్లాట్లు ఎక్కడున్నాయో తెలియక కొనుగో లుదారులు ఆందోళన చెందుతున్నారు.

– నందిగామ

పెసరకు కలిసిరాని కాలం

- భారీ వర్షాలతో తగ్గిన దిగుబడులు
- ధర లేక నష్టపోతున్న రైతన్న



తాండూరు: ఖరీఫ్ సీజన్ పెసర రైతులకు నిరాశే మిగి ల్చింది. స్వల్పకాలిక పంటగా దీన్ని సాగు చేస్తారు. పప్పు ధాన్యాల సాగుకు ఈ ప్రాంత భూములు అను కూలంగా ఉన్నాయి. అయితే ఏటా సాగు విస్తీర్ణం పడిపోతూ వస్తోంది. జిల్లాలో 13వేల ఎకరాల్లో పెసర పంట సాగు చేశారు. భారీ వర్షాలకు సగానికి పైగా దెబ్బతింది. ఉన్న కొద్దిపాటి దిగుబడులు వచ్చి నా మార్కెట్‌లో మద్దతు ధర దక్కకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట సాగు చేసిన నాటి నుంచి భారీ వర్షాలు పడటంతో తీవ్రం గా నష్టపోయామని రైతులు తెలిపారు. ఏటా జిల్లాలోని మార్కెట్ యార్డులు పెసర పంట ఉత్పత్తు లతో కళకళలాడేవి. కానీ ఈ సారి అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వం క్వింటాలు పెసర్లకు రూ.8,768 మద్దతు ధర ప్రకటించింది. అయితే తాం డూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో క్వింటాలు కనిష్ట ధర రూ.3,501, గరిష్ట ధర రూ.6,786, సగటు ధర రూ.3,853 చొప్పున పలుకుతోంది. దీంతో గిట్టు బాటు ధర రాక రైతులు నష్టపోతున్నారు.

రోడ్లన్నీ వర్షార్పణం



వికారాబాద్ - పరిగి మార్గంలో కుంగిన బ్రిడ్జిపై అడ్డంగా వేసిన కర్రలు

- వర్షాలకు కుంగిపోతున్న బ్రిడ్జిలు
- వాహనదారులకు నరకయాతన
- నిద్రావస్థలో ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖలు

వికారాబాద్: రోడ్లన్నీ వర్షార్పణమయ్యాయి. చాలా వరకు ముందే పాడవగా ప్రస్తుత వర్షాలకు మరింత దెబ్బతిన్నాయి. బ్రిడ్జిలు కుంగిపోయి ప్రమాదకరం గా తయారయ్యాయి. ఇలాంటి చోట కర్రలు, రాళ్లు అడ్డుగా ఉంచి అధికారులు చేతులు దులుపుకొ న్నారు. వికారాబాద్ – పరిగి మార్గంలో చిట్టెంపల్లి వద్ద గల బ్రిడ్జి ఇటీవల కుంగిపోయింది. వాహనదా రులు బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సి వస్తోంది. బ్రిడ్జి దెబ్బతిని నెల రోజులు గడిచినా మరమ్మతులు కూడా చేయలేదు. అలాగే పరిగి సమీపంలోని మరో బ్రిడ్జి నెల రోజుల క్రితం కుంగిపోగా చిన్న పాటి మరమ్మతులతో సరిపెట్టారు. ఇలా జిల్లాలో అనేక చోట్ల వంతెను దెబ్బతిన్నా అధికారులు పట్టిం చుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

దాదాపు అన్ని రోడ్లు..

జిల్లాలోని ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్లన్నీ పాడయ్యాయి. మరమ్మతులు, పునర్నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపుతున్నా నిధులు మంజూరు కావడం లేదు. గతేడాది కూడా వరుస వర్షాలకు రహ దారులన్నీ దెబ్బతిన్నాయి. జిల్లా వ్యాప్తంగా 198 కిలో మీటర్ల మేర రోడ్లు పాడైనట్టు అధికారులు తేల్చారు. వాటిని బాగు చేసేందుకు రూ.89 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని ప్రతిపాదనలు పం పారు. తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.8 కోట్లు వెచ్చించాల్సి ఉంటుందని అప్పట్లో తెలిపారు. ఆర్అండ్‌బీ శాఖ పాడైన 98 కిలో మీటర్ల రోడ్లకు రూ.39 కోట్లు మంజూరు చేసింది. పంచాయతీ రాజ్ శాఖ రూ.20 కోట్లు విడుదల చేసింది. అయితే ఈ ప్రక్రియ టెండర్ల వద్దే ఆగిపోయింది.

దెబ్బతిన్న రోడ్లు ఇవే..

జిల్లాలో మెజారిటీ రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. వికారాబాద్ – పరిగి, వికారాబాద్ – నవాబుపేట, వికారాబాద్ – బుగ్గదేవా లయం వేళ్లే దారి, వికారాబాద్ – తాండూరు, కొడంగల్ – తాండూరు, కొడంగల్ – మహ బూబ్‌నగర్, పరిగి – మిట్టకోడూర్, దోమ మండలంలోని దోర్నాల్‌పల్లి – గొడుగోనిపల్లి, ఐనాపూర్ – పాలెపల్లి, గడిసింగాపూర్ – మల్లేపల్లి, వికారాబాద్ – సదాశివాపేట్, కోటాలగూడ – లాల్‌సింగ్ తండా, మన్నెగూడ – మిర్జాపూర్ మీదుగా లల్‌సింగ్ తండా, వికారాబాద్ – దామగుండం రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి.

క్లుప్తంగా

నారాయణపూర్‌లో తాగునీటి ఎద్దడి

పట్టించుకోని పంచాయతీ అధికారులు



నీటి తొట్టె వద్దకు బిందెలతో వచ్చిన మహిళలు

తాండూరు రూరల్: మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొంది. గత మూడు రోజుల నుంచి పైప్ లైన్ సరఫరా చేసే బోరు మోటార్లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో గ్రామంలో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు కాలనీల్లో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సమీపంలో ఉన్న నీటి తొట్టె వద్దకు బిందెలతో తరలివచ్చి నీటిని పట్టుకుంటున్నారు. దీనిపై పంచాయతీ అధికారిని వివరణ కోరగా.. నిధులు లేకపోవడంతో బోరు మోటార్లకు మరమ్మతులు చేయించలేదని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇనుప సామగ్రి చోరీపై ఫిర్యాదు

కొడంగల్: పట్టణంలోని బాలాజీ కేజీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 13వ తేదీన రాత్రి దొంగతనం జరిగిందని పాఠశాల కార్యదర్శి జయతీర్థాచారీ, ప్రధానోపాధ్యాయుడు వెంకటప్పలు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు తాళం వేసిన గేటును, రోడ్డు వెడల్పు కోసం తీసిన గేటును ఇతర ఇనుప సామగ్రిని చోరీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సామగ్రిని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. పెద్ద గేటు, చిన్న గేటు, రెండు క్వింటాళ్ల ఐరన్ విలువ సుమారు రూ.లక్షన్నర ఉంటుందని వివరించారు.

వైద్యం అందక లేగదూడ మృతి



లేగదూడ కళేబరం

బంట్వారం: సరైన వైద్యం అందక ఓ లేగదూడ మృత్యువాత పడింది. ఈ సంఘటన ఆదివారం కోట్‌పల్లి మండలంలోని బీరోల్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. రైతు బాల్‌రాజ్‌కు చెందిన మూడేళ్ల వయసున్న లేగదూడకు 15 రోజుల కిందట వైరస్ వ్యాధి సోకింది. ప్రభుత్వ పశువైద్యం అందకపోవడంతో బాధితుడు ప్రైవేట్‌గా డబ్బులు చెల్లించి చికిత్స చేయిస్తున్నాడు. అయినప్పటికీ సరైన వైద్యం అందకపోవడంతో లేగదూడ చనిపోయింది. రూ.30 వేలకు పైగా నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయారు. గ్రామంలో పశువైద్య ఉపకేంద్రం ఉన్నప్పటికీ సిబ్బంది లేక ఎప్పుడూ మూతపడే ఉంటుందని పేర్కొన్నారు.

హాస్టల్‌కి వెళ్లిన బాలుడి అదృశ్యం



నాగచైతన్య (ఫైల్)

కుల్కచర్ల: ఇంటి నుంచి హాస్టల్‌కు వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం .. రాంపూర్ గ్రామానికి చెందిన నాగచైతన్య(14) తుంకులగడ్డ గురుకుల పాఠశాల(పరిగి)లో 9వ తరగతి చదువుతున్నాడు. కాగ వినాయకచవితికి ఇంటికి వచ్చిన అతడు తిరిగి ఈ నెల 8వ తేదీన హాస్టల్‌కి వెళ్తానని చెప్పి బయలుదేరాడు. కుటుంబసభ్యులు ఆ రోజు సాయంత్రం హాస్టల్‌కి ఫోన్ చేసి సమాచారం అడగ్గా నాగచైతన్య రాలేదని సిబ్బంది పేర్కొంది. దీంతో తెలిసినవారి దగ్గర వెతకగా ఆచూకీ లభ్యం కాలేదు. ఈ మేరకు ఆదివారం స్థానిక పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

కుక్కల దాడిలో గొర్రె మృతి



కళేబరం

తాండూరు రూరల్: కుక్కల దాడిలో ఓ గొర్రె మృతి చెందిన సంఘటన పెద్దేముల్ మండలం రచ్చకట్టతండాలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం.. తండాకు చెందిన గోబ్రనాయక్ గొర్రెలను మేపుతూ జీవిస్తున్నారు. ఆదివారం ఉదయం గ్రామ శివారులో తన మందపై కుక్కలు దాడి చేశాయి. ఇందులో ఓ గొర్రె మృతి చెందింది. ప్రభుత్వమే తనని ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

పొగ వెలువడి.. శ్వాస కొరవడి

- జల్‌పల్లిలో ప్రజారోగ్యానికి కుంపటిలా సీసం బట్టీలు
- కలుషితమవుతున్న భూగర్భ జలాలు
- విమానాలకు పొంచి ఉన్న సిగ్నల్ సమస్య



జల్‌పల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఓ సీసం బట్టీ

పహాడీషరీఫ్: అక్రమంగా కొనసాగుతున్న సీసం బట్టీలతో జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజారోగ్యానికి ముప్పు పొంచి ఉంది. జల్‌పల్లి పార్థివాడ, శ్రీరాం కాలనీలలో ఎలాంటి అనుమతులు లేకుండా సీసం బట్టీలు (పాత బ్యాటరీల నుంచి సీసం కరిగించడం) యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. నగరంలోని బ్యాటరీ, స్క్రాప్ దుకాణాల నుంచి పాడైన బ్యాటరీలు తీసుకొచ్చి ఇక్కడ వాటిని ధ్వంసం చేసి అందులోని సీసంను కరగపోస్తూ పెద్ద ఎత్తున కాలుష్యానికి పాల్పడుతున్నారు. ఈ సమయంలో వెలువడుతున్న దట్టమైన పొగలు స్థానిక ప్రజలను శ్వాస తీసుకోకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. సమస్య తీవ్రతను గుర్తించిన ప్రజలు మున్సిపాలిటీ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం మాత్రం లేదు. జల్‌పల్లి గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో ఒకట్రెండు పర్యాయాలు అధికారులు దాడులు చేసి సీసం బట్టీలు ధ్వంసం చేశారు. కొన్నాళ్ల పాటు స్తబ్దుగా ఉన్న నిర్వాహకులు మళ్లీ తమ అక్రమాలను మొదలెట్టారు. తాజాగా మున్సిపల్ కార్యాలయం వెనుకాల కూతవేటు దూరంలో మరో బట్టీ ప్రారంభమయింది.

భూమిలో కలుస్తున్న వ్యర్థాలు

జల్‌పల్లి, శ్రీరాం కాలనీలలో కొనసాగుతున్న సీసం బట్టీలతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. కాలం చెల్లిన బ్యాటరీలను ధ్వంసం చేసి.. అందులో నుంచి సీసాన్ని వేడి చేసి బట్టీల ద్వారా కరగదీసి ద్రవంగా మార్చే క్రమంలో పెద్ద ఎత్తున రసాయన వ్యర్థాలను భూమిలోకి వదులుతున్నారు. ఈ కారణంగా శ్రీరాం కాలనీలో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమయ్యాయి. ప్రస్తుతం ఇక్కడి బోర్లలో మొదటి 10–15 నిమిషాల పాటు నీరు రంగు మారి వస్తుండడం ఇక్కడి ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది. దీంతో పాటు సీసంను కరిగించే సమయంలో క్యాడ్మియం, లెడ్ కరిగి దాని వ్యర్థాలు కూడా దుమ్ము రూపంలో పొగలో కలిసి కాలనీలో పడిపోతుంది.

శ్వాసకోశ వ్యాధులు

పగలు, రాత్రి తేడా లేకుండా కొనసాగుతున్న ఈ సీసం బట్టీలు స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దట్టమైన పొగల కారణంగా శ్వాస పీల్చుకోలేక సతమతమవుతున్నారు. ఈ సమస్య కారణంగా చిన్నారులు, వృద్ధులు, టీబీ, క్యాన్సర్, చర్మ వ్యాధులకు గురవుతున్నారు. ఇక శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి కూతవేటు దూరంలో ఈ సీసం బట్టీలు కొనసాగుతున్నా అటు మున్సిపాలిటీ గాని.. ఇటు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కాని పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. విమానాశ్రయాలకు కొన్ని కిలోమీటర్ల దూరంలోనే అధికారులు పొగను పైకి విడుస్తూ సిగ్నల్‌ను ఇస్తారు. దాని ఆధారంగా విమానాల ల్యాండింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. కాని ఇక్కడ విమానాశ్రయానికి ఒకట్రెండు కిలోమీటర్ల దూరంలో ఇలాంటి అక్రమ కంపెనీల ద్వారా వెలువడుతున్న పొగతో పెను ప్రమాదమే పొంచి ఉంది.

వృద్ధులకు అవస్థ



సీసం బట్టీల సమస్య తీవ్రంగా వేధిస్తుంది. ముఖ్యంగా వయో వృద్ధులకు శ్వాస తీసుకోవడం కష్టంగా మారింది. చీకటి పడినప్పటి నుంచి తెల్లవార్లు వెలువడుతున్న దట్టమైన పొగలను భరించలేకపోతున్నాం. ఈ విషయమై పలుమార్లు కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదులు సైతం చేశాం.
– వినోద్, జల్‌పల్లివాసి

చర్యలు తీసుకుంటాం



అక్రమంగా కొనసాగే వ్యాపారాలపై చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల ఆరోగ్యానికి చేటు చేసే పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించాం. ట్రేడ్ లైసెన్స్‌కు అనుగుణంగా వ్యాపారాలు చేసుకునేలా ఎప్పటికప్పుడు సూచిస్తున్నాం. స్వచ్ఛ మున్సిపాలిటీగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం.
– వెంకట్రామ్, కమిషనర్, జల్‌పల్లి మున్సిపాలిటీ

తెగని పంచాయితీ

- స్థానిక ఎన్నికలపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- రిజర్వేషన్లపై ఆశావహుల్లో ఆందోళన

షాబాద్: గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో.. పాత రిజర్వేషన్లనే కొనసాగిస్తారా.. కొత్త విధానం అవలంబిస్తారా.. ఇలా పల్లెల్లో ఎక్కడ చూసినా చర్చ సాగుతోంది. పంచాయతీ పదవులపై కన్నేసిన ఆశావహులు ఓ వైపు రిజర్వేషన్ కలిసొస్తుందో లేదోనని ఆందోళన పడుతూనే, వర్తించకపోతే ఏం చేయాలోనని ప్రస్తుతం తర్జనభర్జన పడుతున్నారు. కొందరు ఆసక్తిగల నేతలు తమ అనుచరగణంతో ఎన్నికలపై సమాలోచనలు జరుపుతున్నారు. మాజీ ప్రజాప్రతినిధులు సైతం తమ హయాంలో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు రావాల్సి ఉన్నా.. వచ్చే ఎన్నికల్లో తమ ఉనికి చాటుకునేందుకు అవసరమైన వ్యూహాలు రచిస్తున్నారు.

కొత్త విధానమా?

గత ప్రభుత్వం పంచాయతీ రిజర్వేషన్లు పదేళ్ల పాటు అమల్లో ఉండేలా గత ఎన్నికల సమయంలోనే చట్టం రూపొందించింది. ఆ చట్టం ప్రకారం పాత రిజర్వేషన్లనే కొనసాగించాల్సి ఉంటుంది. కానీ, ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని సర్కార్ కొత్త విధానం అమలు చేసి తన మార్కు చూపెట్టుకుంటుందనే అభిప్రాయాలున్నాయి. అదే జరిగితే పాత రిజర్వేషన్ల చట్టాన్ని రద్దు చేసి కొత్తది రూపొందించాల్సి ఉంటుందని, అందుకు ఏ పద్ధతులను అమలు చేస్తారోననే ఉత్కంఠ ఆశావహుల్లో నెలకొంది. రిజర్వేషన్ల అమలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది.

ఓటరు జాబితా తయారీ

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండేలా ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. దీంతో అధికార యంత్రాంగం ఓటరు తుది జాబితా తయారీ పూర్తి చేసింది. ఒకే కుటుంబానికి చెందిన వారంతా ఒకే పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకునేలా చేశారు. ఫొటో ఓటరు జాబితా ప్రచురించింది. ఓటరు జాబితాపై అభిప్రాయ సేకరణ కోసం జిల్లాస్థాయి రాజకీయ నాయకులతో సమావేశాలు నిర్వహించారు.

పైపులైన్‌కు మరమ్మతులు



పైపులైన్ మరమ్మతులు చేస్తున్న జీపీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

ధారూరు: ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యపై అధికారులు చర్యలు చేపట్టారు. 'పల్లెల్లో తాగునీటి ఎద్దడి' అనే శీర్షికతో ఆదివారం సాక్షి దినపత్రికలో పచురితమైన వార్తకు మండలంలోని మున్నూరుసోమారం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. స్థానిక మాజీ ఎంపీటీసీ రవీందర్ సహకారంతో కార్యదర్శి కిషన్‌నాయక్‌లు తాగునీటిని సరఫరా చేయించారు. పగిలిపోయిన పైపులైన్లకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు.

వ్యక్తి అదృశ్యం



నర్సింలు (ఫైల్)

బొంరాస్‌పేట: మండల కేంద్రానికి చెందిన పుట్టి నర్సింలు ఈనెల 24న కుటుంబ సభ్యులకు తెలియజేయకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఇప్పటివరకు తిరిగిరాకపోవడం, ఆచూకీ తెలియకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఆయన భార్య వెంకటమ్మ ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బాల వెంకటరమణ తెలిపారు.

కోట్‌పల్లి.. అందాల కడలి



ధారూరు: మండలంలోని కోట్‌పల్లి ప్రాజెక్టుకు ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివచ్చారు. చుట్టూ పచ్చని చెట్లతో విస్తరించిన అడవిలో సంచరిస్తూ అక్కడే వనభోజనాలు చేశారు. తర్వాత ప్రాజెక్టు అలుగుపై చేరి కేరింతలు కొడుతూ, సెల్ఫీలు దిగుతూ ఎంజాయ్ చేశారు. యువతీ, యువకులు జేకేఎంఆర్ ద్వారా ఏర్పాటు చేసిన కాయకింగ్ బోటింగ్ చేశారు.

జింఖానా క్లబ్ చైర్మన్‌గా శివరామకృష్ణ

బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని ది హైదరాబాద్ జింఖానా క్లబ్ చైర్మన్‌గా గూడురు శివరామకృష్ణ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన క్లబ్ ఎన్నికల్లో నాగ కిషోర్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. చైర్మన్‌గా గూడురు శివరామకృష్ణ, వైస్ చైర్మన్‌గా ఎస్.మధుసూదన్ రెడ్డి, సెక్రటరీగా ఎన్.నాగ కిషోర్, జాయింట్ సెక్రటరీగా వెన్నం అనిల్‌రెడ్డి, ట్రెజరర్‌గా గడ్డిపాటి హరీష్, డైరెక్టర్లుగా కనుమూరి నారాయణరాజు, రఘురామ్, కంజర్ల సదాశివయాదవ్, కంటిపూడి శ్రీనివాస్‌చౌదరి, అత్తలూరి సుధీర్ కుమార్, రవికుమార్ వడ్లమూడి విజయం సాధించారు.

కార్యాలయానికి స్థలం కేటాయించండి

ఎమ్మెల్యే సబితారెడ్డిని కోరిన మాజీ పారా మిలిటరీ సిబ్బంది సంఘం

మీర్‌పేట: తెలంగాణ మాజీ కేంద్ర సాయుధ పోలీస్ ఫోర్సెస్ సిబ్బంది సంక్షేమ సంఘం కార్యాలయానికి స్థలం కేటాయించాలని ఆదివారం సంఘం సభ్యులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కె.శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దాదాపు 1,500 పారామిలిటరీ కుటుంబాలు నివసిస్తున్నాయని, గతంలో పలుమార్లు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ స్పందించలేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో పాటు పక్కనున్న బడంగ్‌పేట కార్పొరేషన్‌లో మాజీ పారామిలిటరీ సిబ్బంది కుటుంబాలకు ఆస్తిపన్ను రద్దు వర్తింపజేస్తున్నప్పటికీ మీర్‌పేట ప్రాంతంలో మాత్రం వసూలు చేస్తున్నారని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల దేశ సేవ చేసిన పారా మిలిటరీ బలగాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని, త్వరలోనే కుర్మల్‌గూడ ప్రాంతంలో స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాటు మీర్‌పేట కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇంటి పన్నును రద్దును వర్తింపజేయాలని సూచించారు. కార్యక్రమంలో యాదగిరిరెడ్డి, యాదయ్య, రాజారత్నం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హనీట్రాప్ కలకలం

యోగాశ్రమం నిర్వాహకుడికి ఇద్దరు మహిళల వలపువల

- రహస్య వీడియోలతో బెదిరింపులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు
- పక్కా ప్లాన్‌తో అరెస్టు
- స్థానికంగా చర్చనీయాంశం



చేవెళ్ల: హనీట్రాప్ వ్యవహారం చేవెళ్లలో కలకలం రేపింది. నగరంలోని గోల్కొండ పోలీసులు ఐదుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు తెలియడంతో చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ పరిధిలోని దామరగిద్దకు చెందిన మిట్ట వెంకటరంగారెడ్డి గతంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. కొంత కాలంగా ఆయన దామరగిద్దలోని తన వ్యవసాయ క్షేత్రంలో గురు దత్తాత్రేయ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులోనే సీక్రెట్ ఆఫ్ నేచర్ అనే యోగాశ్రమం నిర్వహిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి అక్కడే ఆశ్రయం కూడా కల్పిస్తుంటారు. ఈ క్రమంలో ఆరోగ్య సమస్యలు ఉన్నాయని ఇద్దరు మహిళలు 20 రోజుల క్రితం ఆశ్రమానికి వచ్చారు. అక్కడే ఉంటూ వెంకటరంగారెడ్డికి వలపు వల వేశారు. సీక్రెట్‌గా వీడియోలు తీసి బయటకు వెళ్లిన వారు ముఠా సభ్యుల్లో ఒకరైన అమర్ అనే వ్యక్తితో కలిసి బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించారు. భయపడిన వెంకటరంగారెడ్డి ప్రస్తుతం తన వద్ద డబ్బులు లేవని రూ.25లక్షల చొప్పున రెండు చెక్కులు ముందు డేట్ వేసి ఇచ్చారు. వారు మరో రూ.2 కోట్లు లేదా రెండెకరాల భూమి ఇవ్వాలని.. లేదంటే వీడియోలు సోషల్‌మీడియాలో, యూట్యూబ్‌లో పెడతామని.. చంపుతామని బెదిరింపులకు దిగారు. దీంతో ఆయన ఈనెల 4న హైదరాబాద్‌లో తనకు తెలిసిన పోలీస్ ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేశాడు. ముఠాను పట్టుకునేందుకు పోలీసులు పక్కాగా స్కెచ్ వేశారు. ఇందులో భాగంగా శనివారం గోల్కొండ పరిధిలోని తారామతి బారాదరి హోటల్ వద్దకు రావాలని, రూ.2 కోట్లు ఇస్తామని చెప్పి పిలిచారు. అక్కడికి రాగానే ప్లాన్ ప్రకారం పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది. వెంకటరంగారెడ్డి వద్ద డబ్బులు కాజేసేందుకు పక్కా స్కెచ్‌తోనే ముఠాసభ్యులు హనీట్రాప్‌నకు పాల్పడినట్లు తెలుస్తోంది.

యూరియా పంపిణీ చేయండి

బాయిమీది తండా రైతుల ఆందోళన



మాట్లాడుతున్న బాయిమీదితండా రైతులు

తాండూరు రూరల్: చేతికి వచ్చిన పంటలు పాడవుతున్నాయని, ఇప్పటికైనా యూరియా అందుబాటులో ఉంచాలని పెద్దేముల్ మండలం బాయిమీది తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారు స్థానికంగా మాట్లాడుతూ.. గత మూడు రోజుల నుంచి తట్టెపల్లి పీఏసీఎస్ కార్యాలయానికి యూరియా కోసం వెళ్తున్నామన్నారు. అక్కడ మాత్రం స్థానికులకే యూరియా పంపిణీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చెరుకు, పత్తి, వరి పంటలను సాగు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. తట్టెపల్లి సొసైటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, సీఈఓ చంద్రమౌళిలు స్పందించి తమకు యూరియా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతులు మన్యనాయక్, చందర్‌నాయక్, జ్ఞానేశ్వర్, శంకర్ నాయక్, శంకర్‌చౌహాన్, సందీప్‌కుమార్, నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

150 కిలోల నల్లబెల్లం పట్టివేత



ఎక్సైజ్ పోలీసుల అదుపులో నిందితురాలు, పట్టుబడిన నల్లబెల్లం, పటిక సంచులు

ఆమనగల్లు బస్టాండ్‌లో ఎక్సైజ్ పోలీసుల సోదాలు

ఆమనగల్లు: నాటుసారా తయారీ కోసం అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికలను స్వాధీనం చేసుకుని ఒక మహిళను ఆమనగల్లు ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నల్లబెల్లం, పటికలను ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ నుంచి తరలిస్తున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాద్‌చౌహాన్ ఆధ్వర్యంలో ఎస్‌టీఎఫ్ బృందం, ఎక్సైజ్ పోలీసులు ఆదివారం ఆమనగల్లు బస్టాండ్‌లో తనిఖీలు చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన మహిళ వద్ద ఉన్న బస్తాలను తనిఖీ చేయగా 150 కిలోల నల్లబెల్లం, 15 కిలోల పటిక లభ్యమైంది. దీంతో వాటిని స్వాధీనం చేసుకుని, నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్‌కు చెందిన ఎల్లమ్మ అనే మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్‌టీఎఫ్ ఎస్‌ఐ బాలరాజు, సిబ్బంది సురేశ్, శ్రీను, శ్రీజ తదితరులు ఉన్నారు.

తరలిస్తే కఠిన చర్యలు

నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, ముడి పదార్థాలు విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ బద్యానాద్‌చౌహాన్ హెచ్చరించారు. దసరా పండుగ నేపథ్యంలో సారా తయారీ కోసం హైదరాబాద్ నుంచి నల్లబెల్లం, విప్పపువ్వు, ఇతర విడి పదార్థాలు తరలిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

కూరగాయలు కొనేందుకు వెళ్తూ..

లారీ ఢీకొట్టడంతో ఒకరి దుర్మరణం



ఘటనాస్థలిలో మల్లేశ్ మృతదేహం

చేవెళ్ల: కూరగాయలు కొనేందుకని బైక్‌పై వెళ్లిన ఓ వ్యక్తిని లారీ రూపంలో మృత్యువు కబళించింది. ఈ సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ మండలంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన వడ్డె మల్లేశ్(32) డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన ఇంటి నుంచి కూరగాయలు కొనేందుకు తన బైక్‌పై చేవెళ్లకు వస్తున్నారు. మార్గమధ్యలో కందవాడ లింక్ రోడ్డు సమీపంలో లారీ ఢీకొట్టింది. దీంతో మల్లేశ్ లారీ చక్రాల కింది పడి అక్కడిక్కడే మృతి చెందారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య సరిత, ముగ్గురు పిల్లలున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేరాల నియంత్రణలో 'సీసీ'లు కీలకం



సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో సీఐ శంకర్ నాయక్, మాజీ కార్పొరేటర్ హరినాథ్‌రెడ్డి

మీర్‌పేట: ప్రతిఒక్కరూ తమ వీధిలో, ఇంటి ఎదుట సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శంకర్‌నాయక్ సూచించారు. మీర్‌పేట డీఎల్‌ఆర్‌ఎల్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరస్తులను పట్టించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కీసర హరినాథ్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సభ్యులు లక్ష్మణాచారి, నరసింహులు, భిక్షపతిరెడ్డి, అంజయ్య, మాణిక్ ప్రభు, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థాయి పెంచి.. సేవలు పంచి

- కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో మరిన్ని వైద్య పరీక్షలు
- 24 గంటలు అందుబాటులో సిబ్బంది



ఆస్పత్రిలో ఉన్న ఎక్స్‌రే మిషన్

కొడంగల్: స్థానికంగా ఉన్న ప్రభుత్వాసుపత్రిలో రోగులకు 134 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. బయో కెమిస్ట్రీలో 56, పాథలాజీలో 37, మైక్రో బయోలజీలో 41 రకాల పరీక్షలు చేస్తున్నారు. తెలంగాణ డయోగ్నొస్టిక్స్ పేరుతో నేషనల్ హెల్త్ మిషన్ తెలంగాణ ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ ఆధ్వర్యంలో నిత్యం రక్త, మూత్ర, ఇతర పరీక్షలు చేస్తున్నారు. ఎక్స్‌రే, ఈసీజీ తదితర పరీక్షలను అందుబాటులోకి తెచ్చారు. పేద రోగులకు ఉచిత వైద్యంతో పాటు వైద్య పరీక్షలు చేసి మందులు ఇస్తున్నారు. ఆరోగ్య సిబ్బంది 24 గంటల పాటు వైద్య సేవలు అందిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ ప్రభుత్వాసుపత్రి స్థాయిని పెంచి 220 పడకల ప్రభుత్వ టీచింగ్ ఆసుపత్రిగా మార్చారు. ఇందుకోసం అన్ని వసతులతో కూడిన నూతన భవనాలను నిర్మిస్తున్నారు. త్వరలో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తేనున్నారు.

జాగ్రత్తలు పాటించాలి



కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఇక్కడ ఆపరేషన్లు కూడా చేస్తున్నాం. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రభుత్వాసుపత్రికి రావాలి. వైద్యులు, వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారు. దగ్గు, జ్వరం, కడుపు నొప్పి, జలుబు ఇతర లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. బీపీ, షుగర్, ఇతర దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలి.
– డాక్టర్ చంద్రప్రియ, సూపరింటెండెంట్